**శ్రీలంక అధ్యక్షుడి నుండి ఫోన్ కాల్ అందుకున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ (మార్చి 24, 2026)**

మార్చి 24, 2026

ఈ రోజు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శ్రీలంక అధ్యక్షుడు, గౌరవనీయులైన అనురా కుమార దిసనాయక నుండి ఫోన్ కాల్ అందుకున్నారు.

2. ప్రపంచ ఇంధన భద్రతను ప్రభావితం చేసే అంతరాయాల పై దృష్టి సారిస్తూ పశ్చిమ ఆసియాలో జరుగుతున్న పరిణామాల గురించి ఇద్దరు నాయకులు చర్చించారు.

3. మొత్తం ప్రపంచ ప్రయోజనాల కోసం షిప్పింగ్ లైన్లను తెరిచి ఉంచడం మరియు సురక్షితంగా ఉపయోగించేలా అందుబాటులో ఉంచడం యొక్క ప్రాముఖ్యతను ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు.

4. భారతదేశం-శ్రీలంక ఇంధన సహకారాన్ని బలోపేతం చేయడం మరియు ప్రాంతీయ భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతిని ఇద్దరు నాయకులు సమీక్షించారు.

5. భారతదేశం యొక్క నైబర్‌హుడ్ ఫస్ట్ విధానం మరియు MAHASAGAR విజన్‌కు అనుగుణంగా భాగస్వామ్య సవాళ్లను పరిష్కరించడంలో కలిసి పనిచేయడానికి భారతదేశం యొక్క దృఢమైన నిబద్ధతను ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు.

6. పరస్పర సంప్రదింపులు కొనసాగించేందుకు ఇరువురు నాయకులు అంగీకరించారు.

న్యూఢిల్లీ

మార్చి 24, 2026